




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 22 నవంబర్ 2025

పేజీలు - 08





## సమాజంలో వ్యవస్థలే.. కీలకం

### పీఏసీ చైర్మన్ కూన రవికుమార్

- ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రత్యేక సమావేశం
- సంతృప్త స్థాయిలో జిల్లా అభివృద్ధి జరగాల్సి ఉంది..
- జిల్లాకు ప్రత్యేక గుర్తింపు..ఆదరణ తీసుకురావాలి
- ట్రిబుల్ ఐటీపై మరింత దృష్టిపెట్టండి..
- పాడా ఆధ్వర్యంలో నిర్మించిన టూరిజం భవనాన్ని స్వాధీనం చేసుకోండి
- కుడా ద్వారా మరింత అభివృద్ధి జరగాలి
- అన్ని శాఖల్లో ఆడిటింగ్ ఖచ్చితంగా చేయాలి..
- అధికారులను ఆదేశించిన పీఏసీ చైర్మన్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

సమాజంలో వ్యక్తులు ముఖ్యం కాదు, వ్యవస్థ మాత్రమే శాస్వితమైనదని.. ప్రభుత్వ బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) చైర్మన్ కూన రవికుమార్ హితవు పలికారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది.

2 పేజీలో

## రండి.. పెట్టుబడులు పెట్టండి

- జిల్లాలో అపార వనరులు
- కడప జిల్లాకు మణిహారం
- హెవిహా (మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ)తో ఏపికార్ల్ ఒప్పందం



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిగా అవసరమైన అపార వనరులు కలవని పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా పూర్తి అనుకూల ప్రాంతమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ హెవిహా ప్రతినిధి డా.చేతన్ టమహంకర్ తో పులివెందుల నియోజకవర్గంలోని ఏపీ కార్ల్ తరఫున చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాస ప్రసాద్ ..మిగతా 2పేజీలో

## ఇరువురు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

- రూ. 10,56,000-00 నగదు, 3 సెల్‌ఫోన్లు, బ్యాగ్ స్వాధీనం
- డీఎస్పీ పూతి భావన



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పరారీలో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్ చేసి, వారి నుండి రూ. 10,56,000-00 నగదు, 3 సెల్ ఫోన్‌లు, బ్యాగ్ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ పూతి భావన తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి తన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనదని, ఈ క్రమంలో బెంగుళూరు కేంద్రంగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్‌లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ..మిగతా 2పేజీలో



## జడివాన

### జిల్లాను వీడని వర్షాలు.. అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా వాన

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

వర్షాలు జిల్లా రైతాంగాన్ని వీడటం లేదు. అల్పపీడనం కారణంగా మరోసారి జిల్లాలో జడివాన కురుస్తోంది. శుక్రవారం తెల్లవారు జామునుంచి పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ఆకాశం మేఘావృతమై నల్లని మబ్బులు పట్టింది. జిల్లా కేంద్రమైన కడపతో పాటు మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్, కమలాపురం నియోజక వర్గాల్లో వాన కురిసింది. దీనికి తోడు చలి గాలులు తోలుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, పిల్లలు ఆరోగ్యసమస్యలతో సతమతం అవుతున్నారు. కడప మొత్తం చిత్తడిచిత్తడిగా మారింది. డ్రైనేజీ రోడ్లపై ప్రవహిస్తోంది. పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉండటంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. మరో రెండు రోజుల పాటు రాయలసీమ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. గురువారం రాత్రి 29.4.మి.మీటర్ల వర్షం కురిసినట్లు తెలుస్తోంది. కమలాపురంలో 6.2 మి.మీటర్లు, వల్లూరు 1.8, బి.మఠం 3.8, కాశీనాయన 1.8, పోరుమామిళ్ళ 2.0, బద్వేల్ 2.8, గోపవరం 7.6, అట్లూరులో 4.0 మి.మీటర్ల వర్షం నమోదైంది. ప్రస్తుత వర్షాల కారణంగా జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. జూన్ 1 నుంచి జిల్లాలో నేటికి 601.4 మి.మీటర్ల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా నేటికి 646.7 మి.మీటర్ల వర్షం కురిసినట్లు తెలుస్తోంది.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం

..వార్త 8వ పేజీలో



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రాజకీయ భవిష్యత్తుపై నీలి నీడలు

..వార్త 4వ పేజీలో

# పరారీలో వున్న ఇద్దరు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి నవంబర్ 5 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య ఏ వీర శంకర్, కాశినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగళూరులో ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచామని, ఈ నిఘాలో భాగంగా శుక్రవారం కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లను టూ టౌన్ సిఐ సదాశివయ్య పట్టణంలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. 10,56,000–00 నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 %ధ్టుస్త్ర% స్వాధీనం చేసుకోవడమైనదని వివరించారు. విచారణలో బెంగుళూరులో పిజి నడుపుతున్న ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ రాయల్ బుక్ 365. కామ్. ఇన్ (%తీశీఎ-ఖశ్రీఎశీశీఎ365.ఎశీఎ.ఱఅ%) అను వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినదని తెలియజేసారు. ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరామన్నారు. పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన టూ టౌన్ సిఐ, వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

# రండి.. పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చు కున్నారు.

**ఒప్పందం ముఖ్యాంశాలు**

ప్రాథమికంగా రానున్న ఆరు మాసాలలో రూ.30 కోట్ల పెట్టుబడితో రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా దాదాపు 50 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు.దశల వారీగా మరో 4 సంవత్సరాలలో రూ. 2 వేల కోట్ల పెట్టుబడితో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ సంస్థ అమెరికా రక్షణ సంస్థ తోటి ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇటువంటి సంస్థ మన దేశంలో మొదటిసారిగా ఇక్కడ పెట్టుబడి పెడుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా.శ్రీధర్ చెరు కూరి సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ..లిలి వైయస్సార్ కడప జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు అపార వనరులు కలవని పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రాంతమని తెలిపారు.విదేశీ పెట్టుబడి దారులను ఆకర్షించేందుకు మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ హెవిహో,ఏపీ కార్ల్ వారితో ఒప్పందం చేసు కున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరంగా కావల్సినటువంటి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పులివెందుల-బెంగళూరు అంతర్జాతీయవిమానాశ్రయానికి దగ్గరగా ఉండడంతో పాటు జాతీయ రహదారులు అభివృద్ధి చెంది ఉండడం తో తక్కువ ప్రయాణ సమయం తీసుకోవడం వలన విదేశీ పెట్టుబడిదారు లను ఆకర్షించేందుకు ఎక్కువ అవకాశాలు కలవన్నారు. ఈ ఒప్పంద పత్రం కార్యరూపం దాల్చడానికి ఏపి రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వెలమాటి, మినిస్ట్రీ ఎంఎస్ఎంఇ టెక్నికల్ అడ్వైజర్ శంకర్ ప్రసాద్, అగ్రికల్చర్, పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ మరియు జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ సంయుక్త కృషి వలన ఈ ఒప్పంద పత్రం కార్యరూపం దాల్చినదని ఏపి కార్ల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈ ఎంఓయూ కార్యక్రమంలో ఏపి కార్ల్ శాస్త్ర వేత్త డా.శివ ప్రసాద్, అడ్మిన్ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**తొండూరు, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాలు ముగింపు వేడుకను స్థానిక గ్రంథాలయ శాఖలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి జెడ్పి హైస్కూల్ ఉపాధ్యాయులు రమణ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి స్వరూప రాణి,ఉపాధ్యాయులు,గ్రంథాలయా సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

# సమాజంలో వ్యవస్థలే కీలకం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో చైర్మన్ తోపాటు అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, పామర్ల ఎమ్మెల్యే కుమార రాజా వర్ల, కాంట్రాక్టర్ ఇసాక్ భాష, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, అసిస్టెంట్ సెక్రెటరీ నాగమునెయ్య హాజరయ్యారు.

ఈ సమావేశంలో ప్రాధానంగా యోగి వేమన విశ్వ విద్యాలయం, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఐఐఐటి ఇడుపులపాయ), రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్, కడప స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్, పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా), కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా), ఏపీ టూరిజం వైఎస్ఆర్ కడప రీజియన్, ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్ రీసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ లిమిటెడ్ (ఎపి కార్ల్) సంస్థల నిర్వహణ, అభివృద్ధి, పురోగతిపై చైర్మన్ కూనా రవికుమార్ క్షుణ్ణంగా సమీక్షించారు.

**సంతృప్త స్థాయిలో జిల్లా మరింత అభివృద్ధి జరగాలి..**

ఈ సందర్భంగా.. పీఏసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ కడప జిల్లా విద్యా సాంకేతిక పారిశ్రామిక మౌలిక అభివృద్ధిలో పురోగమనం వైపు అడుగులేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మరోవైపు ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో పురోగమనంలో జిల్లా ముందంజలో వున్నా.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంకా సంతృప్త స్థాయిలో అన్ని అంశాల్లో జిల్లాలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తికి, ప్రతి సంస్థకు, వ్యవస్థకు ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యం అని గుర్తు చేస్తూ.. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, సౌలభ్యాలను, నిధులను సక్రమంగా ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ అధికారులు కీలక బాధ్యత వహించాలని సూచించారు. జిల్లాలో చాలా వరకు అభివృద్ధి పనులు అసంపూర్తిగానే ఉన్నాయని, సంబందిత శాఖల అధికారులు తమ సొంత ఇంటిని ఎంత ఉత్సాహంగా చక్కదిద్దుకుంటారో.. అంతే బాధ్యతగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుతో రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పారిశ్రామిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ గుర్తింపును తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.. అదే ఆశయంతో రాష్ట్రంలో.. వైఎస్ఆర్ కడప జిల్లాకు కూడా ప్రత్యేక గుర్తింపు, ఆదరణ తీసుకురావాలన్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్య సాధనలో.. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పీఏసీ) తరపున తమవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు.

మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడంలో, అకడమిక్, నూతన అధ్యయన పరిశోధనలో రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని, గుర్తింపు పొందుతున్న యోగివేమన యూనివర్సిటీ.. శాస్త్ర సాంకేతిక పరిశోధనలు, లలిత కళల అభివృద్ధికి మరించ ప్రాచుర్యం రావాలాన్నారు. అదేవిధంగా.. డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్, డిప్లమా, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**ట్రిబుల్ ఐటీపై మరింత దృష్టిపెట్టండి..**

అర్జీయూకేటి లో కేవలం 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ కోర్సులు మాత్రమే కాకుండా టెక్నాలజీకి సంబంధించి సర్టిఫికెట్ కోర్సులను కూడా నిర్వహిస్తే.. యూనివర్సిటీ ఆర్థికంగా పరిపుష్టి సాధించడంతో పాటు, చాలా మందికి సాంకేతిక నైపుణ్య సామర్థ్యం. కూడా అందుతుందని సూచించారు. అలాగే



విద్యార్థులు ఎక్కువ శాతం డిగ్రీ తర్వాత వెంటనే పీజీ కోర్సులను చేస్తున్నారని.. తద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడంతో పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో సబ్జెక్టుపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోలేక పోతున్నారన్నారు. ఏ డిగ్రీ అయినా సరే.. అండర్ గ్రాడ్యుయేషన్ తర్వాత రెండు మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసిన తర్వాతే పీజీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

**పాడా భవనాన్ని స్వాధీనం చేసుకోండి..**

పాడా ఆధ్వర్యంలో ఎపి టూరిజం నిధులతో నిర్మించిన భవనాన్ని పరిశీలించి... జిల్లా యంత్రాంగం ప్రభుత్వ హ్యాండోవర్ చేసుకోవాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. అలాగే.. పార్నపల్లె సీబీఆర్ రిజర్వాయర్ వద్ద నూతనంగా నిర్మించి.. ఇరిగేషన్ శాఖకు అప్పగించిన ఎపి టూరిజం భవనాన్ని తిరిగి పర్యాటక శాఖ తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఆ దిశగా జిల్లా కలెక్టర్ కు ఫైల్ పెట్టాలని పీయూసీ చైర్మన్ సూచించారు. రపంచ ప్రఖ్యాతిగాంచిన గండికోట మనంజిల్లాలో ఉండడం మన అదృష్టంగా చెప్పవచ్చున్నారు. ప్రపంచ పర్యటక మ్యాపులో గండికోటకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం మన బాద్యత ఆన్నారు. అంతేకాకుండా.. పర్యటక పరంగా జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని ప్రభుత్వ సహకారంతో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. "కుడా" ఆద్వర్యంలోని జిల్లాలోని మున్సిపాలిటీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, ఉన్నత శ్రేణి వర్గాలకు చెందిన వారికి అందిస్తున్న హౌసింగ్ సొసైటీల అభివృద్ధి పనులను అన్ని స్థాయిల్లోనూ వేగవంతం చేయాలన్నారు. ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్ రీసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ లిమిటెడ్ (ఎపి కార్ల్) సంస్థలో అడ్వాన్సుడ్ రీసెర్చ్ ల్యాబ్ సదుపాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిన.. అవసరం ఉందన్నారు. సీసీఎండి అథారిటీ అందించిన ప్రమాణికాల మేరకు నిర్వహణ జరగాల్సిన అవసరం ఉంద న్నారు. రెండు రోజులుగా జిల్లాలో పర్యటించిన కమిటీకి జిల్లా స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగిందని, ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా.. కూడా మరింత పురోభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అన్ని శాఖల్లో విధిగా ఆడిటింగ్ జరగాలన్నారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నాయని, అధికారులు పూర్తి బాధ్యత తీసుకుంటే... జిల్లాకు అన్నీ సమకూరినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ రాజశేఖర్, డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విసి ఆచార్య జీ. జయరామిరెడ్డి, అర్జీయూకేటి ఇంచార్జి విసి ఆచార్య విజయ్ కుమార్, ఎపి కార్ల్ సీఈవో శ్రీనివాస ప్రసాద్, టూరిజం ఆర్ డి రమణ కుమార్, సిపిఓ హాజమతయ్య, కడప ఆర్డిఓ జాన్ ఎర్విన్, కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర. పరిశుభ్రత పచ్చదనం పై కార్యక్రమము

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని మహానంది పల్లె గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రత పచ్చదనాన్ని పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలసపాడు మండలం లోని మహానందిపల్లె గ్రామంలో శుక్రవారం,పిచ్చి మొక్కలను తొలగించి వేప, మామిడి , నేరేడు మరియు ఇతర మొక్కలను నాటడం జరిగిందని ఎంపీడీవో మహబూబ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం ఏర్పాటు చేసి ప్రజల దగ్గర నుంచి ప్లాస్టిక్, పనికిరాని పుస్తకాలు, గాజు సీసాలు ఇతర మొదలగు వస్తువులు తీసుకొని సమానమగు సరుకులు మార్పిడి చేయడం జరిగినది. సదరు కార్యక్రమమును ఉద్దేశించి, డి. ఎల్. డి. వో . గారైన వెంకట శేషయ్య మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారైన పి. మహబూబ్ బీ ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండవలసిందిగా తెలిపియున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరకుండా ఉంటాయని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా ఉంటూ మిగతా వారికి కూడా ఆదర్శంగా ఉండాలని తెలిపి ఉన్నారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి. మురళీమోహన్ ,



పరిపాలన అధికారి ఏ సీతారామ రెడ్డి , మండల ప్రజా పరిషత్ సిబ్బంది , పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులైన శ్రీనివాసులు రెడ్డి, పుల్లారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది. సదరు కార్యక్రమము విజయవంతం చేసినందులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

## ఇళ్ల మంజూరు కొరకు ఈనెల 30వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలి

### హౌసింగ్ డిఈ వై.రమేష్ బాబు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామాలలో కోత్త ఇండ్ల మంజూరు కొరకు శుక్రవారం 21వ తేది నాటికి అవాస్ ప్లస్ సర్వేలో 126 ఇండ్లు మాత్రమే రిజిస్టర్ చేయడం జరిగిందని డిఈ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎలిజిబుల్ ఉన్న లబ్ధిదారులందరూ ఈనెల 30వ తేది నాటికి మీ గ్రామ పరిధిలో ఉండే సచివాలయం లో ఇంజనీర్ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లి మీ ఇంటికి సంబంధించినటువంటి రేషన్ కార్డు, ఆధార్ కార్డులు,భార్యాభర్త బ్యాంక్ అకౌంటు, ఉపాధి హామీ పని పుస్తకం తీసుకొని సచివాలయం వద్దకు వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా తెలిపారు. సచివాలయ సిబ్బంది అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహించాలని డిఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది సత్యనారాయణ, రమణ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరంలో నారాయణ విద్యా సంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకల్లో కమిషనర్ మనోజ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా నారాయణ విద్యా సంస్థల విద్యా ర్థియేనని తెలిపారు. ఆ విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించడం గర్వకారణంగా భావించడం జరుగుతోందన్నారు. విద్యాపరంగా రోల్ మోడల్‌గా నిలుస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం క్రీడల్లో రాణించేలా ఇలాంటి స్పోర్ట్స్‌మీట్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహించడం మరింత సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల యాజమాన్యం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన సూచించారు. అనంతరం ఏజీఓం శ్రీనివాసులు మాట్లాడుతూ తమ చైర్మన్ రమాదేవి, జీఎం విజయభాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీల్లో 500 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. విజేతలకు బహుమతులతోపాటు మెడల్స్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఏఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశోధన మెలుకువలు అత్యంత ఆవశ్యకం



**వై.వి.యు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** స్కాలర్ లకు పరిశోధన మెలుకువలు అత్యంత ఆవశ్యకమని భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌కు సమన్వయకర్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ సి. రాఘవ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సేనెట్ హాల్లో స్కాలర్ లకు “పరిశోధనకు తాత్విక పునాది, పరిశోధన పద్ధతులపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, సహ ఆచార్యులు, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ఆదాలత్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్ పర్సన్ రిటైర్డ్‌జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని విద్యుత్ వినియోగదారుల సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా న్యాయం చేస్తాం, ఆర్థిక సభ్యులు మధు కుమార్ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదు పరిష్కారానికి తాము ఎల్లప్పుడు కూడా అందుబాటులో ఉంటాం సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తాం విజయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్నామని అందులో భాగంగానే విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేశామని చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డివిజన్ ఆఫీస్ కాంపౌండ్ ఆవరణలో విద్యుత్ ప్రజా కళా వేదిక వద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుతు పంపిణీ చేస్తూ ఎక్కడ కూడా సమస్యలు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని అలాగే నిత్యం రైతులు, కస్టమర్లతో కూడా సమావేషాలు నిర్వహిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని విద్యుత్తు వినియోగదారులు కూడా మాకు సహకరించి మీ సమస్యల పైన తెలిపితే తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఇంకా ఎవరైనా వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్.ఎస్ సంబంధించిన అధికారులు మరియు డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడి ఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏ ఏ ఓ ఆఫీసర్ విజయలక్ష్మి, టెక్నికల్ డిపార్ట్మెంట్ ఏఈ హరిణి, ఏఈ జగదీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ జాఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన ఏడి అశోక్ రెడ్డి

### మండల వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల, మరియు ఇప్పట్ల గ్రామలలో భూసార పరీక్ష ఫలితాల విశ్లేషణపై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏడి అశోక్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా మట్టి నమూనాలను పరీక్ష చేయించుకోవాలన్నారు. దానికి అనుగుణంగా ఎరువులు వాడటం జరగాలన్నారు. విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా పెట్టుబడులు పెరిగి భూమి సారవంతం తగ్గుతుందని ఆయన రైతులకు తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ కు 50 శాతం సబ్సిడీలో వివిధ రకాల క్రిమి సంహారక మందులు, వేప నూనెను అందుబాటులో ఉంచామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ రకాల క్రిమిసంహారక మందులు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు,రైతు సేవ కేంద్రాల సిబ్బంది విక్టోరియా, రాణి , ప్రసన్న,పవన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేయాలి

### ప్రజా వైద్యాధికారి డాక్టర్ రమేష్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు ఇంట్లోనే తడి, పొడి చెత్త వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే క్లాప్ ఆటోకు అందించాలని కడప నగర పాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌదా గిరి రమేష్ తెలిపారు. శుక్రవారం కడప నగర పర్యటనలో భాగంగా 35 వ డివిజన్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే అందరీ సహకారం అవసరమని తెలిపారు. చుట్టు పక్కల ప్రదేశాలలో ఇంట్లో చెత్త వేయకుండా ఇంటి వద్దకు వస్తున్న శానిటరీ సిబ్బందికి అందించాలని కోరారు. ఇండ్ల వద్ద ఉన్న సైడ్ కాలువలలో ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకూడదని తెలిపారు. అలా వేయడం వల్ల సైడ్ కాలవలో నీళ్లు ఆగి దోమల ఉత్పత్తి అవుతాయన్నారు. దోమలవల్ల అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు సెక్రెటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### ఎంపీడీవో వెంకటరమణయ్య



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** పరిశుభ్రమైన పరిసరాలు, సమాజంతోనే ఆరోగ్యంగా జీవించగలమని ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో థీమ్ 5 విజువల్లి క్లీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాన్ని ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటల నుండి గ్రామంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు పూర్తిగా పరిశుభ్రత చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రంతులయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతంగా జీవించేలా సేవా భావం కలిగుండాలి

### వైద్యాధికారి శ్రీనివాసరావు



**బి కోడూర్, మేజర్‌న్యూస్:** ప్రజలు జ్వరాల బారిన పడకుండాసంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేలా సేవాభావం కలిగి ఉండాలని, సురేంద్రనగర్ యుపిఎస్సి వైద్య అధికారి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సురేంద్ర నగర్, తిరువెంగళపురం శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, లెప్రసీ, లార్వా, ఫీవర్ ,ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు. రాగి మచ్చలు స్పర్శ లేనట్లయితే కుష్టి వ్యాధిగా గుర్తించాలన్నారు. ప్రథమ దశలోనే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. సబ్ యూనిట్ అధికారి టి.నరసింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ప్రతి స్కూల్ ను విజిట్ చేసి ,శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దోమతెరలను వాడటం వలన దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. పాఠశాలలో వంట రూములను పరిశీలించి, వారికి శుభ్రత పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులను నాణ్యమైన భోజనాలను అందించేటట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,కొండపేట ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై శుక్రవారం చెన్నూరు సీఐ కృష్ణా రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో అడ పిల్లల పై అనేక నేరాలు జరుగుతున్నాయని వారి భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోక్సోచట్టం,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి విషయాలను వివరించారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి,అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో పాఠశాలలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పిల్లల భద్రత పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు శంకర్ నాయక్,సుధాకర్,ప్రధానోపాధ్యాయురాలు,పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

## ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి




**కలసపాడు మేజర్‌న్యూస్ :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు,సిఆర్టిలు,పిజిటిలు మరియు బోధనేతరసిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన కేజీబీవీలలో పనిచేసే సిబ్బంది అందరూ అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాలను సాధిస్తున్నారన్నారు. కానీ ఇంతలా కష్టపడుతున్న వారి సమస్యల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. ఆర్థిక పరమైన విషయాలలో కానీ,ఆర్థికేతర సమస్యల పరిష్కారంలో కానీ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు.ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న మినిమం టైం స్కేల్(ఎమ్ టీ ఎస్) వర్తింపు సమస్యను పరిష్కరించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వమైనా చొరవ తీసుకోవాలన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. పగలు,రాత్రులు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికి ప్రభుత్వం వారిపై సవతితల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు.వెంటనే మినిమం టైమ్ స్కేలు అమలు చేయడంతో పాటు మిగిలిన సమస్యల పరిష్కారంలో కూడా చొరవ తీసుకోవాలన్నారు. చివరకు సెలవుల మంజూరు విషయంలో కూడా జిల్లాస్థాయి అధికారులు వివక్ష కనపరుస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ తరగతులలో తెలుగు,ఇంగ్లీషు సబ్జెక్టులను సిఆర్టి లనే బోధించమనడం సరికాదన్నారు.వెంటనే కేజీబీవీ లలోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు.వార్డెన్ మరియు నైట్ వాచ్మెన్ పోస్టులను మంజూరు చేసి సిఆర్టిలను రాత్రి విధుల నుండి మినహాయించాలన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంపై శిక్షణా తరగతులు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా థీమ్%-%5 పరిశుభ్రత, పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీ అంశంపై చెన్నూరు మండలంలోని రామనపల్లె గ్రామపంచాయతీలో శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు.గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు,చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ వర్కర్లు రామనపల్లె రైతు సేవా కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ డి.స్వప్నిక అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలనతో శిక్షణా తరగతులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ,డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి పాల్గొని సుస్థిర అభివృద్ధి,పరిశుభ్రత, పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ప్రజా దర్బార్‌లో బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ప్రజా దర్బార్‌కు తరలివచ్చిన ప్రజల నుండి బిటెక్ రవి స్వయంగా అర్జీలను స్వీకరించారు. కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యల తీవ్రతను, పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కష్టాలను ఓపికగా ఆలకించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల నుండి వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో బిటెక్ రవి గారు మాట్లాడారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ప్రతి అర్జీని గౌరవించి, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి గారు మాట్లాడుతూ.. "ప్రజా దర్బార్‌లో వచ్చిన ఏ ఒక్క అర్జీని కూడా నిర్లక్ష్యం చేయకూడదు. వ్యవస్థలో ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి రాకూడదు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలి," అని అన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని బిటెక్ రవి గారు పునరుద్ఘాటించారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రాజకీయ భవిష్యత్తుపై నీలి నీడలు

## పార్టీ టికెట్ ప్రశ్నార్థకమే -రాజకీయంగా కొనసాగాలని సుధీర్ నిర్ణయం -ప్రజల మధ్య ఉండాలన్న భావన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా వాడి వేడి చర్చ జరుగుతోంది. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ్మలమడుగు పార్టీ సమన్వయకర్తగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో డాక్టర్ సుధీర్ రెడ్డి భవిష్యత్తుపై భిన్న రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఇకపై డాక్టర్ సుధీర్ రాజకీయాలకు దూరం అవుతారని కొందరు అభిప్రాయ పడుతుండగా, అలాంటిదేమీ లేదని పార్టీ అధినేత ఆదేశానుసారం డాక్టర్ సుధీర్ పార్టీ బలోపేతానికి మరింత గట్టిగా కృషి చేస్తారని ఇంకొందరు వాదిస్తున్నారు. డాక్టర్ సుధీర్ రెడ్డిని పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా జగన్ నియమించడం జరిగింది. పార్టీ పరంగా ఇది అత్యున్నత స్థానంగా చెప్పవచ్చు. అయితే నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులైన రామసుబ్బారెడ్డి కే జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ లభ్యమయ్యే అవకాశం ఉంది. ఈలోపు అనూహ్య పరిణామాలు చోటు చేసుకుని పార్టీ అధిష్టానం నిర్ణయం మార్చుకుంటే తప్ప జరగబోయేది అదేనని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా డాక్టర్ సుధీర్ మాత్రం పార్టీ నిర్ణయం మేరకు పని చేయాలని, ప్రజల మధ్య ఉండాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. జరగబోవు ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉందని అప్పటికి రాజకీయ పరిణామాలు రూపాంతరం మారే అవకాశాలు కూడా ఉంటాయని డాక్టర్ సుధీర్ బలంగా నమ్ముతున్నట్లు ఆయన అనుయాయులు చెబుతున్నారు. ఏది ఏమైనా డాక్టర్ సుధీర్ రెడ్డి రాజకీయాలకు దూరంగా జరిగే అవకాశం లేదని, పార్టీ మారే సూచనలు లేవని చెప్పవచ్చు. పార్టీ అధిష్టానాన్ని మెప్పించే స్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో డాక్టర్ సుధీర్ కు తప్పక న్యాయం జరుగుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. మరి ఆ దిశగా డాక్టర్ సుధీర్ రాజకీయ ప్రయాణం కొనసాగుతుందో లేదో కాలమే సమాధానం చెబుతుంది.

# మృతదేహానికి నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్ మంచూరు




**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కోనరాజు పల్లె గ్రామానికి చెందిన బోలిగర్ల వెంకట సుబ్బయ్య 48సం.అనారోగ్యం కారణంగా గురువారం బెంగళూరులోని ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందాడు వెంటనే సమాచారం తెలుసుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి శుక్రవారం మృతుని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమములో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసులరెడ్డి, టిడిపి నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, బొగ్గుల సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి జాతీయ బిసి సంఘం కడప జిల్లా అధ్యక్షుడు బుర్రి రాజగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ హేమ సుందర్ రావ్‌కు టిడీపీ నాయకుల సన్మానం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు తీసుకున్న సీఐ హేమసుందర్ రావ్ ను పోరుమామిళ్ల మండల టిడిపి అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల శాలువ వేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పట్టణ టిడిపి అధ్యక్షులు తూపల్లె మస్తాన్, యూనిట్ ఇన్చార్జి మొగల్ రహమతుల్లా అలియా చిన్న, సీనియర్ నాయకులు షరీఫ్, దర్వేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అందరి కృషితోనే దోమల నియంత్రణ : జిల్లా మలేరియా నివారణ అధికారిణి మనోరమ



**తొండూరు మేజర్‌న్యూస్ :** సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆగుడూరు లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే మరియు వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేసి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కార్మికులు బ్రిడ్జి నిర్మాణం పని నిమిత్తం ఆగుడూరు కు వచ్చిన కార్మికులకు దోమకాటుకు గురి కాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని అని, ప్రతి ఒక్కరు దోమతెరాలు వాడలి అని,ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని శ్రీమతి. మనోరమ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, సూపర్ వైజర్ రాధా సి.హెచ్.ఓ. నందిశ్వర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదినారాయణ రెడ్డి ఇంటికి పోవాలంటే ముందు నన్ను దాటాలి : బిటెక్ రవి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందులలోని టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుత్ణూ సతిష్ రెడ్డి 5 సార్లు పోటీ చేస్తే 5 సార్లు ఓడిపోయాడు ఆదినారాయణ రెడ్డి 4 సార్లు పోటీ చేస్తే 4 సార్లు గెలిచాడు. ఆదినారాయణ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు. జగన్ రాష్ట్ర స్థాయి నాయకుడు. సీఎంగా పని చేశాడు. అటువంటి వ్యక్తి మీద ఈ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే అయిన ఏ లీడర్ అయిన మాట్లాడుతారు. ఇక్కడ స్థానిక వైసీపీ నాయకులు జగన్‌ని గల్లీ లీడర్‌గా చూస్తున్నారు. అందుకే జగన్‌ని విమర్శించే స్థాయి ఆదినారాయణ రెడ్డికి లేదని మాట్లాడుతున్నారు .చేయని నేరాన్ని మా మీద మోపినప్పుడు తెలియదా మీకు అని బిటెక్ రవి గారు ఘాటు విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్బార్ నిర్వహించనున్న ఎమ్మెల్యే పుత్తా



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప బిల్టప్ సర్కిల్ పుత్తా ఎస్టేట్‌లోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా చింతకొమ్మదిన్నె మండలానికి చెందిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక లేదా అభివృద్ధి సంబంధిత సమస్యలను అర్జీ రూపంలో సమర్పించి ఎమ్మెల్యే కి విన్నవించుకోవాలని మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అవకాశం ఉన్నందున ఎక్కువ మంది ప్రజలు పాల్గొనాలని సూచించారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

### ఘనంగా ఎమ్మెల్యే పుట్టా జన్మదిన వేడుకలు

### మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి

### పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు





దువ్వూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ 61వ పుట్టినరోజు సందర్భంగా దువ్వూరు మూడు రోడ్ల సెంటర్ నందు మండల టిడిపి అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ ఇంచార్జ్ పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది . అలాగే కానగుడూరు గ్రామంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు తోట శేషయ్య రాయల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఫోటోతో కూడిన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా రమణారెడ్డి, రాంబాబు లు మాట్లాడుతూ ప్రజా సేవకులు, ప్రజల మెచ్చిన నాయకులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అని అన్నారు. ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు తెలిపారు.కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పొలిమేర రవీంద్రారెడ్డి , పెంచికలపాటి వెంకటసుబ్బయ్య, కోనేటి హరినాథ్, జెస్టాది ఆశీర్వాదం, నాగరాజు యాదవ్,తాహిర్ హుస్సేన్,అందే శ్రీనివాసులు, కోట ప్రసాద్ రెడ్డి,భూమిరెడ్డి జయరామిరెడ్డి,బోధనపు శివకుమార్, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర జీవితం

### సచివాలయ జిల్లా ఇన్‌ఛార్జ్ అధికారి మైథిలి

చెన్నూరు మేజర్‌న్యూస్ : పరిశుభ్రమైన గ్రామాలతోనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని గ్రామ,వార్డు సచివాలయ జిల్లా ఇంచార్జ్ అధికారి మైథిలి తెలిపారు. విజువల్లి క్లీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలంలో ఎంపికైన రామనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ అధికారి మైథిలి హాజరై గ్రామ సర్పంచ్ డి.స్వప్నికతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మైథిలి మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ గ్రామాల్లో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తప్పనిసరిగా గ్రీన్ అంబాసిడర్లకు అప్పగించాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 52 మంది గ్రీన్ అంబాసిడర్లు,గ్రీన్ గార్డులు చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొని వారికి కేటాయించిన వీధులను ఇంచార్జ్ అధికారుల పర్యవేక్షణలో శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు,ఏవో వరప్రసాద్ రెడ్డి,ఏఈ అర్డబ్ల్యూఎస్ కె.ఉమామహేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీ వెంకట సుబ్బమ్మ,మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే కొండాపురంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని వినతి

కొండాపురం మేజర్‌న్యూస్: రైల్వే కొండాపురంలో బ్రిటిష్ కాలం నుండి ప్రతి ఒక్క ప్యాసింజర్ రైలు ఆగి టాయిలెట్స్ కు నీటిని నింపుకొని ప్రయాణికులకు దాహార్తి తీర్చుకొని వెళ్లేవి ఆ విధంగా నీటి సౌకర్యం ఉంది అటువంటి సౌకర్యం ఉన్న కొండాపురంలో ప్యాసింజర్ రైళ్లు ఆగకపోవడం చాలా దారుణం ఎందుకంటే కొండాపురం రైల్వే స్టేషన్ కు చుట్టూ నాలుగు మండలాల ప్రజలు వచ్చి ఇక్కడ నుంచి ప్రయాణం కొనసాగించేవారు ఈ కోవిడ్ ఏమని వచ్చిందో దేశవ్యాప్తంగా అన్ని స్టేషన్లో రైళ్ల రాకపోకలు నిలబెట్టిన సందర్భంలో కొండాపురంలో కూడా రైళ్ల రాకపోకలు నిలబెట్టడం ఇక అప్పటినుంచి ఇప్పటివరకు రైళ్లను నిలబెట్టాలని అడుగుతూనే ఉన్నాం ఇటీవలే ఒక నాలుగు రైలు మాత్రమే స్టాపింగ్ ఇచ్చారు ఇంకా హైదరాబాదు చెన్నై వెళ్లడానికి రెండు రైళ్లు అనగా వెంకటాద్రి ఎక్స్ప్రెస్ మరియు దాదర్ ఎక్స్ప్రెస్ ఈ రెండు రైలు స్టాపింగ్ ఇచ్చి రైల్వే కొండాపురం మరియు చుట్టుపక్క ఉన్నా మండలాల ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని STATION CONSULTATIVE COMMITTEE MEMBERS శ్రీరామిరెడ్డి ఏం మనోహర్ బాబు, టి సుబ్బారావు కె నాగేష్ టి సాయికుమార్ అలాగే పి కులశేఖర్ ఎం ప్రసాద్ వెంకట కృష్ణయ్య రామ సుబ్బయ్య లాజర్ రామాంజనేయరెడ్డి కనకరాజు పాల్గొన్నారు.



## గుడిపాడులో విజిబుల్ క్లీన్ విలేజ్ కార్యక్రమం

### ప్రతీ ఇంటి వద్ద చెత్త సేకరణ - నియోజకవర్గ ప్రత్యేక అధికారి అదిశేషారెడ్డి - మండల ప్రత్యేక అధికారి హీదాయతుల్లా - ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి

దువ్వూరు, మేజర్‌న్యూస్ : గ్రామమును ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా మీ ఇంటి దగ్గరికి వచ్చే వాహనాలలో చెత్త వేయాలని మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పిడి ఆదిశేష రెడ్డి, మండల ప్రత్యేక అధికారి హిదాయతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామములో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గుడిపాడు గ్రామంలో ప్రత్యేక విజిబుల్ “క్లీన్ విలేజ్” కార్యక్రమం గ్రామ సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్ ఆధ్వర్యంలో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,చెత్త సేకరణలో ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఆదిశేషరెడ్డి, మండల ప్రత్యేక అధికారి హీదాయతుల్లా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గుడిపాడు గ్రామాన్ని ప్రత్యేకంగా ఎంచుకుని,ఉదయం 6 గంటల నుండి గ్రామంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలిపారు. “గ్రీన్ అంబాసిడర్స్” మరియు “గ్రీన్ గార్డులు” ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పొడి చెత్తను సేకరించి “స్వచ్ఛ రథం” కార్యక్రమం ద్వారా జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తిగా పరిశుభ్రత,చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. అన్నిశాఖాధికారులు, గ్రామపెద్దలు,మహిళలు,విద్యార్థులు,స్థానికుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగిందన్నారు.గ్రామస్థులకోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్లీన్‌విలేజ్ కార్యక్రమం గుడిపాడు గ్రామప్రాంత పరిసరాల పరిశుభ్రతను కొనసాగించడానికి,సుసంస్కృత గ్రామ సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ, ట్రైనీ ట్రైనీ ఎస్ ఐ జగదీశ్వరరెడ్డి,ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, టీడీపీ నాయకులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు తుమ్మల మస్తాన్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ , పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య,ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ,పంచాయతీ కార్యదర్శి టి.వీ.నరసింహారావు,వీఆర్వో ఫజల్ అలీ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : పోలీసులు విధులతోపాటు వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.నారాయణ భార్య రమాదేవికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అందచేశారు. బాధిత పోలీస్ కుటుంబాలకు తాము అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఓ కె.వి రమణ, డి.పి.ఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టా జన్మదిన వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా శ్రేణులు




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు ఉదయాన్నే వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఐదు రోడ్ల కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సుధాకర్ యాదవ్ పుట్టినరోజు సాయంత్రం కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్ను పల్లె సుబ్బారెడ్డి సాంబశివరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పూజా శివ. నారాయణ మాజీ ఉప మండలాధ్యక్షుడు పోల్ రెడ్డి తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ను ప్రజల సద్వినియోగం చేసుకోండి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** శనివారం ఉదయం 11:00 గంటల నుండి 1:00 వరకు కడప బిల్టప్ సర్కిల్, పుత్తా ఎస్టేట్ లోని టీడీపీ కార్యాలయం నందు నియోజక వర్గ శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున పెండ్లిమర్రి మండలం ప్రజలు వారి యొక్క సమస్యలను అర్జీ రూపంలో MLA గారికి విన్నవించుకోవలసినదిగా పెండ్లిమర్రి మండలం టిడిపి మండలాధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి తెలియజేశారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ, చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న వృద్ధ బ్రాహ్మణుల సౌకర్యార్థం అన్ని వసతులు, అత్యంత ప్రేమాప్యాయతలతో సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ను శుక్రవారం స్థానిక టీచర్స్ కాలనీ యందు బ్రాహ్మణ బంధువులందరి సమక్షంలో దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత కామరాజు దండపాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు జీవకళ ధనుంజయవ శర్మ, కోశాధికారి తాటిపాటి రామ గోపాల శర్మ, కార్యదర్శి మైదుకూరు సూర్య ప్రకాష్, మధుర హరి కిషోర్ శర్మ, అయ్యలరాజు సదాశివరావు, టి.బాలసూర్యారావు, నాగేశ్వరరావు, యమ్మనూరు రామచంద్రశర్మ, మైత్రేయ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థంగా సేవలందించాలి : ఉప ఎంపీపీ నారాయణరెడ్డి

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా అధికారులు ప్రజాప్రతినిధులు సేవలందించాలని ఉప ఎంపీపీ ఎస్‌ఏ నారాయణరెడ్డి సూచించారు శుక్రవారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ సాత్రి సలోమి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఉప ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు రైతుల సంక్షేమ దిశగా పనిచేసినప్పుడు మంచి గుర్తింపు వస్తుందన్నారు అధికారులు ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించడంలో బాధ్యతగా పనిచేయాలన్నారు డిప్యూటీ ఎంపీడీవో షాకీర్‌అలీ ఖాన్ మాట్లాడుతూ సమావేశంలో ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు గ్రామస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల రబీలో శనగ పంట సాగు ఆలస్యం అయిందన్నారు వర్షాల కారణంగా మినుము పంట దెబ్బతినేఅవకాశాలు కనిపిస్తున్నాయన్నారు ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన క్రింద గర్భవతి మహిళలకు ప్రయోజనం చేకూర్చడం జరుగుతుందన్నారు చాపాడుకెసికెనాల్ ఏ ఈ ఆశాజ్యోతిమాట్లాడుతూఆయకట్టు పరిధిలో వరి పంట సాగు చేసిన రైతులకు సమృద్ధిగా సావునీరుఅందిస్తున్నామన్నారు మళ్లీ పంట సాగుకు సాగునీరు విడుదల చేసేది ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ఉంటుందన్నారు ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్ మాట్లాడుతూ పకడ్బందీగా ఉపాధి హామీ పనులు చేపట్టడం జరిగిందన్నారు వేసవికాలంలో కాలువలో పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు హౌసింగ్ ఏఈ శేఖర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు కొత్త పక్కా గృహాలు మంజూరు చేయిస్తామన్నారు ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ మైలవరం కాలువల ఏ ఈ లలిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గౌతమి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి అశోక్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయేశ్వరి హెల్త్ అధికారి సుభాషిణి గ్రామపంచాయతి కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు




## ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్యకు ఘన సన్మానం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కూశెట్టి పాలకొండయ్యను మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బద్వేల్ రోడ్ లోని లక్ష్మీ చెన్నకేశవ కళ్యాణ మండపం నందు శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది. మండల శాఖ అధ్యక్షుడు జి .కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పద్మలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పద్మలత మాట్లాడుతూ విద్యా క్షేత్రం లో సమస్యల పై కృషి చేయాలని తెలిపారు.ఈసమావేశం లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ 79 సంవత్సరాల చరిత్ర కల్గిన రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా జనరల్ సెక్రటరీగా మొదటి సారిగా మైదుకూరు ప్రాతం నుండి ఎన్నికైన కూశెట్టి పాలకొండయ్య ఉద్యమాలే ఊపిరిగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థి నాయకునిగా , ఆర్టీసీ లో ఎంప్లాయ్ యూనియన్ నేతగా, ఎస్టీయు లో సాధారణ కార్యకర్తగా, మైదుకూరు మండల శాఖ అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కౌన్సిలర్ గా ప్రస్తుతం ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక కావడం,గతంలో సమైక్యాంధ్ర ఉద్యమంలో చురుకైన నాయకుడిగా , విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో గత 24 సంవత్సరాలుగా కృషి చేస్తు తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం మనకు గర్వ కారణం అన్నారు. సన్మాన గ్రహీత పాల కొండయ్య మాట్లాడుతూ విద్యా ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుండి పోరాడతానని తెలిపారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై జిల్లా అధికారులతోనూ ,పాలకులతోనూ సామరస్యం గా మాట్లాడి సమస్యలు పరిస్కరిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి



గోశెట్టి రామమోహన్, ఉపాధ్యక్షుడు గంగారపు చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వర రాజు, రీజియన్ కన్వీనర్ రమణయ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్. సూర్య నారాయణ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు బి. కె సురేష్, జి. ఆర్ మల్లేశ్వర రెడ్డి, మహిళా కన్వీనర్ శ్రీదేవి, మధు, రాధా, హజరత్ రెడ్డి, నాగరాజు,నారాయణ, వరలక్ష్మి ,అపర్ణ ,విజయుడు,రవీంద్రారెడ్డి మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.

## డిసెంబర్ 4వ తేదీ నుండి కాశినాయన ఆరాధన ఉత్సవాలు

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో కాశి నాయన 30వ ఆరాధన ఉత్సవాలను, డిసెంబర్ 4వ తేదీ నుండి నిర్వహిస్తామని ఆశ్రమ నిర్వాహకులు, చెన్నారెడ్డి తెలిపారు. ఆరోజు రాత్రి జ్యోతి ప్రజ్వలన,రథోత్సవం ఉంటాయి. శుక్రవారం పల్లకి ఉత్సాహం జరుగుతుంది.2026 జనవరి 18న కాశీనాయన జయంతి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో కాశినాయన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



## కుంభగిరిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎల్ ఎస్ డిజి లో ఐదు థీమ్ క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ సాధనలో భాగంగా శుక్రవారం అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీలో మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల హరితరాయబారులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అట్లూరు మండల ఎంపీడీవో వెంగముని రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు దగ్గరుండి శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రామంలోని వీధులను శుభ్రం చేయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వెంగముని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన ఇంటితో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు పరిసరాలు బాగుంటేనే మనం బాగుంటామని ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను తడి,పొడి చెత్తలను వేరువేరుగా చేసి మీ ఇంటి దగ్గరికి వచ్చే పారిశుద్ధ్య కార్మికుల బండి వద్ద పొడి చెత్త తడి చెత్త వేర్వేరు డబ్బాలలో వేయాలన్నారు ప్రజలు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలన్నారు ప్రత్యామ్నాయంగా ఫాబ్రిక్, పేపర్ సంచులను వాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, హరితరాయబారులు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ చిన్న, పరశు రాముడు తదితరులు పాల్గొన్నారు



## వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ ఆపాలి ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** వెనుకబడినరాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేసుకొని ప్రజాపతినిధులు అధికారులు పాటుపడాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఆర్ ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు జగన్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాయలసీమ ప్రాంతంలో కరువు వలసలు ఆత్మహత్యలు నిరుద్యోగ పరిస్థితుల్లో ఉందన్నారు రాయలసీమ లోని ప్రాంతాలను అభివృద్ధి పరచడమే కాకుండా విద్య వైద్య పరంగా కూటమి ప్రభుత్వం పాటుపడాలన్నారు అభివృద్ధి పరచడంలో కోస్తా ప్రాంతాలనే కాకుండా రాయలసీమ అభివృద్ధకి చొరవ చూపాలన్నారు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వమే నడపాలన్నారు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయకూడదు అన్నారు గత వందేళ్లుగా రాయలసీమ హక్కులను కోల్పోయి అన్యాయాలకు గురైన విషయాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

## పాఠశాలలో నేల ఆరోగ్యం, స్థూల,సూక్ష్మ పోషకాల పై అవగాహన




**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** సుస్థిర వ్యవసాయం,విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా చెన్నూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో (ఎస్ఎస్ హెచ్‌పి) స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాము కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నాదేవి,సైన్ ఉపాధ్యాయురాలు తిరుపతమ్మ ఆధ్వర్యంలో భూసారా పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు జి.ఈశ్వర కవిత, సుదేష్ణ, డిఆర్సి వ్యవసాయ అధికారి సుచిత్ర శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు,సూక్ష్మ పోషకాలు,వాటి ప్రాముఖ్యతపై అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, "మట్టి ఆరోగ్యం సరిగా ఉండడం వల్లే పంట దిగుబడులు మెరుగవుతాయని విద్యార్థులు చిన్నప్పటి నుంచే నేల పరీక్ష, పోషకాల అవసరం,పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి" అని సూచించారు.అలాగే మట్టి నమూనాల సేకరణ విధానం, పంటల అవసరాలకు అనుగుణంగా ఎరువుల వినియోగం,పర్యావరణ హిత చర్యల గురించి కూడా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా మార్చేందుకు చెయ్యి చెయ్యి కలుపుదాం..!

### గోపవరం ఎంపీడీవో సురేష్ బాబు



**గోపవరం, మేజర్‌న్యూస్ :** గ్రామాలను పరిశుభ్రంగా మార్చేందుకు చెయ్యి చెయ్యి కలపి ఒకటవుదాం అని గోపవరం మండల అభివృద్ధి అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతఅనే నినాదం తో గోపవరం మండల అభివృద్ధి అధికారి జి. సురేష్ బాబు మొదలు పెట్టిన స్వచ్ఛత ఛాంపియన్స్ కార్యక్రమం నేడు రెండవ షెడ్యూల్ లో భాగంగ గోపవరం గ్రామ పంచాయతీ నందు శుక్రవారంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలము లోని అన్ని గ్రామ పంచాయతీల గ్రీన్ అంబాసిడర్లు , గ్రామ అభివృద్ధి అధికారులు మరియు మండల అధికారులు పాల్గొని గోపవరం నందు ప్రతి వీధిని శుభ్రపరిచి గ్రామ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సేవలు అభినందనీయం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్య అందిస్తూ వారికీ అండగా ఉంది వారి ఉన్నత స్థానాలకు వెళ్లడానికి శ్రీ సత్యసాయిబాబా ట్రస్టు సేవలు అభినందనీయం అని బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరాం అన్నారు.శ్రీ భగవాన్ సత్యసాయిబాబా నూరవ జ యంతి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం ఎస్బీఐ కాలనీలో ఉన్న సత్యసాయి మం దిరంలో ఆయన చిత్రపటానికి పూల వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సత్యసా యిబాబా 100 వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టపర్తి సత్య సాయి బాబా జన్మదినం అధికారంగా నిర్వహించడం ఎంతో అభినందనీయ మని ఆయన అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పార్ధన లు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్కే సంస్థ అధ్యక్షులు రాయల్ కరీముల్లా, ఉపాధ్యాయులు శీను విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకల మధ్య శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం

**మాచిరెడ్డి పల్లెకు ఆధ్యాత్మిక శోభ**

**పుత్తా నరసింహారెడ్డి నివాసంలో కన్నుల విందుగా కల్యాణం**

**భక్తి శ్రద్ధలతో సాగిన స్వామి వారి కళ్యాణం**

**ప్రజలకు తీర్థప్రసాదాల పంపిణీ..**





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లెలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి స్వగృహంలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ కన్నుల విందుగా నిర్వహించబడింది, ఈ సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా పురోహితుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభమై, గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది, కార్యక్రమంలో పుత్తా నరసింహా రెడ్డి కుటుంబ సభ్యులు, రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దంపతులు, యువనాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య కల్యాణాన్ని భక్తి భావంతో వీక్షించారు, దేవుని నామస్మరణతో కార్యక్రమం మరింత భక్తి పూర్ణంగా సాగింది, కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు అందుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది..

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ర్యాలీ




**తొండూరు, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం. ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా,పరిశుభ్రంగా. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అందరి బాధ్యత గా తీసుకోవాలి వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలనేది దీని ఉద్దేశం. కాలుష్యం లేని పర్యావరణం, ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ, స్వచ్ఛమైన నీటి వనరులు,ఇళ్లు,అపార్టుమెంట్లు,కాలనీ,గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలి. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గుడులు, గోపురాలు, చర్చిలు, మసీదుల, పరిశ్రమల్లోను దీనిని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గాలిలో కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత కాలుష్య నియంత్రణ మండలి తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఎక్కడకు వెళ్లినా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనేది ఆశయం. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా పారిశుద్ధ్య పనులు

### పాల్గొన్న ప్రజా ప్రతినిధులు అధికారులు




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** చూడ చక్కని గ్రామపంచాయతిగా టంగుటూరు గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో శుక్రవారం ఉదయం నుండే మెగా పారిశుద్ధ్యపనులను చేపట్టారు ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ గ్రామ సర్పంచ్ బంగి కరుణమ్మ ఎంపీటీసీ సభ్యులు గుత్తి దస్తగిరి గ్రామపంచాయతి కార్యదర్శులు బాబు వెంకటయ్య పణింద్ర వినయ్ మండలంలోని హరిత రాయబారులు పాల్గొన్నారు డ్రైనేజీల్లో రోడ్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో పూడికతీత పనులు చేపట్టారు వీధులు ప్రధాన రోడ్లు పాఠశాలలు గ్రామమంతా పెద్ద ఎత్తున చెత్తా చెదారని ఏరివేశారు పరిసరాలను పరిశుభ్రం చేశారు ట్రాక్టర్ల సహాయంతో చెత్తాచెదారాన్ని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రానికి తరలించారు అక్కడ మండలంలోని హరిత రాయబారులకు పారిశుద్ధ్య పనులపై అవగాహన కలిగించారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు శిక్షణ కార్యక్రమం



**చాపాడు మేజర్‌న్యూస్:** చాపాడు మండలం చాపాడు గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రత పచ్చదనాన్ని పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని చాపాడు గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత దినోత్సవము సందర్భంగా మండల అభివృధి అధికారి, ఉపమండల అభివృధి అధికారి వారి ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ అసిస్టెంట్లు చాపాడు గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రం చేయడం జరిగినది. తదుపరి 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు గ్రీన్ అంబాసిడర్లకు, గ్రీన్ గార్డులకు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ ప్రసంగిస్తూ పరిశుభ్రత వలన గ్రామాలలో ఆరోగ్యం మెరుగుపడుతుందని తెల్పడం జరిగింది. గ్రీన్ అంబాసిడర్ల సేవలు మరువరానివని తెల్పడం జరిగింది.అనంతరం అంబాసిడర్లకు మరియు గ్రీన్ గార్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది.

## గ్రామాల పరిశుభ్రత మనందరి ఆరోగ్యం

### ఎంపీడీవో కేజియా

**కమలాపురం మేజర్‌న్యూస్ :** పరిశుభ్రమైన పరిసరాలు, సమాజముతోనే ఆరోగ్యంగా జీవించగలమని ఎంపీడీవో కేజియా అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పెద్దచెప్పల్లి గ్రామంలో క్లీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించి, అధికారులు ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు వర్షాకాలంలో వీధులలో నీరు నిలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు ప్రజలు కూడా వారి ఇంటి పరిసర ప్రాంతాలలో ఉన్న బాణలు తొట్లు, కొబ్బరి చిప్పలలో నీరు నిలవకుండా శుభ్రపరచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది అవి మనపై దాడి చేస్తాయన్నారు.గ్రామంలోని వార్డుల కోసం టీమ్‌లను ఏర్పాటు చేసి చెత్త గుంతల తొలగింపు, జెసిపి,ద్వారా పొదల తొలగింపు, రోడ్ల శుభ్రత, లైమ్ స్ప్రెడింగ్ వంటి పనులను చురుకుగా చేపట్టారు. వీటితో పాటు గ్రామ ప్రజలకు తాగునీరు చేరే ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకులను కూడా పూర్తిగా శుభ్రపరచడం జరిగిందనారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం ప్రభుత్వం పని మాత్రమే కాదని బీ ప్రతి గ్రామస్తుడి బాధ్యత అన్నారు . ఒక్కో ఇల్లు చెత్తను సేకరించే పని సక్రమంగా నిర్వహిస్తే అనుకున్న లక్ష్యం మరింత వేగంగా చేరగలం. అన్నారు తాగునీరు, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆమె తెలిపారు ప్రజల సహకారంతోనే గ్రామం నిజంగా స్వచ్ఛంగా, ఆరోగ్యంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. అలాగే గ్రీన్ అంబాసిడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.